ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం 29 మార్చి 2019 16 పేజీలు

## జేఎన్‌టీయూకేలో క్రీడా, కళాశాల దినోత్సవాలు

కాకినాడ(భానుగుడి సెంటర్), న్యూస్‌టుడే: కాకినాడలోని జేఎన్‌టీయూ క్రీడా, కళాశాల దినోత్సవాలను శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ పీఆర్వో ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ విశాల్ గున్ని, కళాశాల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు హాజరవుతారన్నారు. యూసీఈకే ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.సుబ్బారావు అధ్యక్షతన జరిగే ఈ వేడుకలను యూసీఈకే వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ పర్యవేక్షిస్తారని, యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డా.జి.శ్యామ్‌కుమార్, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎ.కృష్ణమోహన్ సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తారన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
శుక్రవారం 29 మార్చి 2019

## నేడు, రేపు జేఎన్టీయూకే దినోత్సవం

జేఎన్టీయూకే, మార్చి 28:జేఎన్టీయూకేలో ఈనెల 29, 30 తేదీల్లో యూసీఈకే, జేఎన్టీయూ విశ్వవిద్యాలయం క్రీడా, కళాశాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు తెలిపారు. శుక్రవారం నిర్వహించే క్రీడా దినోత్సవానికి జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని, శనివారం నిర్వహించే కళాశాల దినోత్సవానికి విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు హాజరుకానున్నారన్నారు. వేడుకలకు ప్రిన్సిపాల్ సుబ్బారావు అధ్యక్షత వహించనున్నారని, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ పర్యవేక్షిస్తారని, వర్సిటీ క్రీడల కార్యదర్శి డాక్టర్ జి.శ్యాంకుమార్, ప్రొఫెసర్ కృష్ణమోహన్‌లు సమన్వయ కర్తలు వ్యవహరిస్తారని పీఆర్వో తెలిపారు.